తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం 07.12.2024 | పేజీలు : 08

Follow :




# క్రీడాకారులకు అండగా ఉంటా



**●ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ(జనంసాక్షి)**క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రభుత్వ విప్ వేములవాడ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని తోడ్పాటు అందిస్తున్నాయని పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో క్రీడాకారుల కోసం త్వరలోనే ఇండోర్ స్టేడియం తో పాటు మరో క్రీడ మైదానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. మన ప్రాంతంలో కబడ్డీ అంటే మొదటగా నూకలమర్రి సనుగుల గ్రామాలు వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తొస్తుందని తెలిపారు. త్వరలోనే మన ప్రాంతంలో కబడ్డీ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని వర్గాలను కలుపుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా మెరుగైన పాటల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.. యువకుల కోసం అనేక గ్రామాల్లో ఓపెన్ జిమ్లను ఇచ్చినట్లు తెలిపారు.. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అబ్సర్వర్ మల్లేష్ గౌడ్ ,

మిగతా 2లో..



# కన్నీటి పర్యంతమైన రానాపూర్

**స్వగ్రామానికి చేరిన ఎన్‌కౌంటర్ మృతుడు వేగోళపు మల్లయ్య పార్థీవదేహం**

**మంథని(జనంసాక్షి) :** ఎన్ కౌంటర్ లో మృతి చెందిన ఏగోలపు మల్లయ్య ఏలియాస్ మధు, కోటి కమలాకర్, మృతదేహం ఎట్టకేలకు స్వగ్రామమైన పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండలం రానాపూర్ శుక్రవారం చేరింది. దీంతో కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. ఈనెల 1న ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక అడవుల్లో పోలీసుల కాల్పుల్లో ఏగోలపు మల్లయ్య ఏలియాస్ మధు ఏరియాస్ కోటి మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం హైకోర్టు అడ్వకేట్ ముందు, కుటుంబ సభ్యుల ముందు మృతుని ఫోటోలు, వీడియో గాయాలు పూర్తిగా తీసిన అనంతరం ఏటూరు నాగారం వద్ద శవాన్ని గ్రామస్తులకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. మల్లయ్య మృతదేహం గ్రామంలోకి రాగానే మల్లయ్య అమర్హై అనే నినాదాలతో రానాపూర్ మార్మోగిపోయింది. గ్రామస్తులంతా అంతిమ చూపు కోసం బారులు తీరి మల్లయ్య మృతదేహం వద్ద వద్ద రోదనలు చేశారు.

మిగతా 2లో..



# ప్రభుత్వం దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతా..

**సబ్సిడీలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది..**

**నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగించాలని అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రభుత్వానికి సూచన చేశారు.భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

మిగతా 2లో..

# అల్ఫోర్స్‌లో ఘనంగా శతచండియాగం



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందన్నారు బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్సై ముహూర్త

మిగతా 2లో..

# కన్నుల పండువగా ఆదివరహస్వామి కళ్యాణం



మంథని, (జనంసాక్షి) : కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహాస్వామి క్షేత్రంలో శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తజనులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదులను అందజేశారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 2లో..

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

**పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06 (జనంసాక్షి)**



మార్నింగ్ వాకింగ్ లో భాగంగా నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకింగ్ చేస్తూ.. పట్టభద్రులను కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఆర్మూరు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని పట్టభద్రుల ఓటర్ అవగాహన కార్యక్రమానికి హాజరైన పట్టబద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని ట్రస్మా సంఘాన్ని స్థాపించిన అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారుట్రస్మా స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, ట్రస్మా ఆర్మూర్ ప్రెసిడెంట్ మల్లయ్య, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ప్రవీణ్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పి.సుందర్, పి.గోపి కృష్ణ , గణేష్, బబ్లు, రవికాంత్, విజయ్, ప్రకాష్, రామకృష్ణ , ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

# అందంతో ఆత్మవిశ్వాసం

**●నగర మేయర్ యాదగిరి సునీల్ రావు**





**కరీంనగర్(జనంసాక్షి):**అందం ఆనందాన్ని సంతోషాన్ని కలిగించడం తో పాటు మనకు ఆత్మవిశ్వాసం కలిగించడంలో సహాయపడుతుందని నగర మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం రోజు ఫిలిం భవన్ లో జరిగిన సక్సెస్ ఇన్స్యూట్ ఆఫ్ బ్యూటీ సొల్యూషన్స్ వారి 9వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రకాశం చేసి కేక్ కట్ చేసి మాట్లాడారు. నిర్వాహకురాలు స్వప్న మంచి ఆలోచనతో కరీంనగర్లో ఇన్స్టిట్యూట్ నెలకొల్పి ఎంతో మందికి శిక్షణ ఇచ్చి వారికి స్వయం ఉపాధిని కలిగించేలా ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా 18వ బ్యాచ్ శిక్షణ పొందిన విద్యార్థులకు తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు స్వప్న మాట్లాడుతూ... ఇప్పటి వరకు 700కు పైగా విద్యార్థులకు తమ సంస్థ ద్వారా శిక్షణ రాణించామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులంతా సంపాదిస్తూ కుటుంబానికి సహాయకారిగా ఉంటున్నారని

మిగతా 2లో..

# రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల రోడ్లు గుంతలమయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**



రాజన్న ఆలయానికి ఆదాయం పుష్కలంగా వస్తున్నప్పటికీ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు గుంతల మయంగా మారిపోయిందని మాజీ సర్పంచ్,మాజీ ఆలయ ధర్మకర్త పోలస నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉమ్మడి రాష్ట్రాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడ లక్షలాది మంది భక్తులు వస్తుంటారు.ప్రతి నిత్యం వేలాదిమంది భక్తులు స్వామి వారి దర్శనానికి వస్తున్న క్రమంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో రహదారులన్నీ గుంతల మయం కావడంతో భక్తులు పట్టణ ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవాలయం ప్రధాన ముఖద్వారం ముందు ఉన్న మెట్ల నుండి అమ్మవారి కాంప్లెక్స్ మీదుగా గతంలో నున్న జగిత్యాల పాత బస్టాప్ వరకు, ఆలయం మెట్ల ముందు నుండి ఉడిపి హోటల్ మీదుగా జాత్ర గ్రౌండ్ లోని టిటిడి.ధర్మశాల మీదుగా మొదటి బైపాస్ రోడ్డు వరకు ఉన్న సిమెంట్ రోడ్లు గుంతలు పడి,కంకరతేలడం

మిగతా 2లో..

## కన్నీటి పర్యంతమైన రానాపూర్

32 సంవత్సరాల సుదీర్ఘం అనంతరం రానాపూర్ గ్రామానికి మల్లయ్య విగత జీవిగా రావడంతో గ్రామస్తులంతా విషాద వదనంలో మునిగిపోయారు. శనివారం రోజున ఉదయం రాణాపూర్ లో 10 గంటలకు అంతిమయాత్ర, దహన సంస్కార కార్యక్రమాలు ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా

ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ చిట్నేని సంపత్ రావు , ఎన్నికల అధికారి ఎన్ . లక్ష్మినారాయణ ,కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సింగారపు తిరుపతి , ఉపాధ్యక్షులు బొడ్డు రాములు , ఆర్గనైసింగ్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి , జాయింట్ సెక్రెటరీ ముస్తఫా ,సీనియర్ కబడ్డీ కోచ్ లు మల్లయ్య , లక్ష్మినారాయణ ,బొడ్డు నారాయణ లు వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు .

## అల్ఫోర్స్‌లో ఘనంగా శత చండి యాగం

కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు. ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని, నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని, వారు అమ్మవారిని ప్రార్థించారు. కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల రోడ్లు గుంతల మయం

వలన పాదచారులు ,వాహన దారులు పలు ఇబ్బందులు పడుతూన్నారన్నారు.సుమారు 27 ఏండ్ల క్రితం రాజన్న ఆలయ నిధులతో ఇట్టి సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిందని,చెడిపోయిన రోడ్లకు నిధులు మంజూరు చేసి నూతనంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి ఇట్టి రోడ్లను బాగుచేయుటకు నిధులు మంజూరు చేయించి, త్వరగా నిర్మాణం పనులు జరిపించాలన్నారు.

## అందంతో ఆత్మవిశ్వాసం

అన్నారు. 9వ వార్షికోత్సవ సందర్భంగా కొత్తగా జాయినైన విద్యార్థులకు బ్యూటీ కిట్స్ ప్రధానం చేశారు. శిక్షణ పొందిన విద్యార్థులు సుధా, పావని, చైతన్య తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉచితంగా హైడ్రాఫీషియల్ అధునాతన పరికరాన్ని ప్రదర్శించి అవగాహన కలిగించారు.

## సీఎంను విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదు



**ముస్తాబాద్ (జనంసాక్షి):**పట్టణ కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ చర్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాయకులు ఎల్లగౌడ్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, భాను, మహేందర్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు కలరు.

## ఆర్జీ-3, ఏపీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

రామగిరి, డిసెంబర్ 06(జనంసాక్షి) :ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు డిసెంబర్ 7 (శనివారం) నాడు దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# కరీంనగర్‌లో స్పెషల్ డ్రైవ్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06 (జనంసాక్షి)** :కరీంనగర్ కమిషనరేట్ టౌన్ డివిజన్ లో ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజు అర్ధరాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా రాత్రి సమయాల్లో రోడ్లు, జంక్షన్ ల వద్ద నిద్రిస్తున్న నిరాశ్రయులని గుర్తించి అనుమానాస్పదంగా తిరిగే వారిని పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేశామన్నారు. వారిని మున్సిపాలిటీ పునరావాస కేం ద్రాలకు తరలించామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో దాదాపు 40 మందిని



గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పిఆర్టియు టిజి రామడుగు మండల శాఖ ఎన్నిక

**రామడుగు(జనంసాక్షి):**ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రామడుగు మండల అధ్యక్షులుగా గజ్జెల నల్లగొండయ్య గారు, ప్రధాన కార్యదర్శిగా భూక్యా ఉమాపతి గార్లను నియమిస్తూ పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి గార్లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మండల అధ్యక్షునిగా ఎన్నికైన గజ్జెల నల్లగొండయ్య గారు రామడుగు మండలంలోని రుద్రారం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన భూక్య ఉమాపతి గారు వన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.నూతనంగా ఎన్నికైన మండల శాఖను రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల ఆనందం, చిందం రమేష్, రామడుగు మండలంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు

## మార్కెట్ నూతన పాలకవర్గానికి సన్మానం



**వేములవాడ (జనంసాక్షి)**వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రైతు ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని వారన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించారు మార్కెట్ కమిటీ చైర్మన్ రోనీడి రాజు,వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, డైరెక్టర్ దైతా కుమార్, వస్తాది కృష్ణ, గుర్రం విద్యాసాగర్,పాలకుర్తి పరశురాం, చెరుకు శంకర్, పరుశురాం, రాగిరి నాగరాజు నాయకులు నాగుల రాము,నామాల పోచటి, తోటరాజు, నేరెళ్ల శ్రీధర్, అరుణ్ తేజ చారి, గంటల ప్రకాష్, కుతాడి రాజేశం,యూత్ కాంగ్రెస్ నాయకులు యిన్నారం సాగర్, చిట్ల శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.



## సంబరాలలో యువజన కాంగ్రెస్ నాయకులు

మల్యాల నవంబర్ 06(జనంసాక్షి):మల్యాల మండల కేంద్రము లోని మహాలక్ష్మి ఫాంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో వెల్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన ఫలితాలలో మల్యాల మండల నాయకులు సత్తా చాటారని అన్నారు. ఈ పోటీలో మల్యాల మండలానికి చెందిన నాయకులు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులుగా ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రామన్నపేట గ్రామానికి చెందిన వెల్మ కృష్ణారెడ్డి ,చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శిగా తాటిపల్లి గ్రామానికి చెందిన శ్రీకోటి శ్రీకాంత్, మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మల్యాల కు చెందిన శనిగారపు తిరుపతి, ఉపాధ్యక్షుడిగా నాగుల సంజీవ్ గౌడ్ గెలుపొందడంతో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహం నెలకొందన్నారు.

## ఆయిల్ ఫామ్‌తో అధికలాభాలు

ముత్తారం(జనంసాక్షి)ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ తోటలు చాలామంది రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజప్రతినిధుల రైతులతో కలిసి శుక్రవారం ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట లోని ఆయిల్ ఫామ్ తోటలతో పాటు ఫ్యాక్టరీని సందర్శించి సాగు చేసిన రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.బోల్నేని బుచ్చంరావు, నాంసాని సమ్మయ్య,భుజేందర్ తోపాటు తదితరులున్నారు.



## మెకానికల్ ఎప్పటికి ఎవర్గ్రీన్ సబ్జెక్టు

రామగిరి, డిసెంబర్ 06(జనంసాక్షి) : మెకానికల్ లేనిచే మిగితా బ్రాంచ్లు లేవని, మెకానికల్ ఎప్పటికి ఎవర్గ్రీన్ సబ్జెక్టు అని రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ మెకానికల్ విభాగ అధిపతి, డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అర్ధోబోటిక్స్, రోబోటిక్స్పై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా రమేష్ ఠాకూర్ హాజరై




మెకానికల్ విద్యార్థులకు ఉత్తేజితంగా ప్రసంగించారు .ఇన్నోవియన్స్ టెక్నాలజీస్కు చెందిన ట్రెయినర్స్ సతీష్ పడినాల్, శేఖర్లాల్, ఫ్యాకల్టీ సలహాదారు పి స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి లోకేష్, బి శ్రీనాథ్, వై లావణ్య, ఎం సంగీత, ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసు.. 24 గంటల్లోనే ఛేధించిన పోలీసులు



**శంకరపట్నం జనంసాక్షి:** శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బాగోతం రాకేష్ తన ఇంటి ముందు నిలిపి ఉంచిన పల్సర్ బైక్ ను దుండగులు దొంగిలించారన్న ఫిర్యాదు మేరకు... మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిపిన తనిఖీల్లో అనుమానాస్పదంగా టీఎస్ 36జీ7509 పల్సర్ 220సీసీ నంబర్ గల బైక్ తో గుండె శివప్రసాద్ కనిపించగా అతన్ని పట్టుకున్న పోలీసులు విచారించగా అసలు నిజం బయటపడింది. గొల్లపల్లి కి చెందిన బండారి రాజశేఖర్ తో పాటు తాను బైకును దొంగిలించామని తెలిపినట్లు పోలీసులు తెలియజేశారు. రాజశేఖర్ పరారీలో ఉండగా శివప్రసాద్ ను హుజురాబాద్ కోర్టులో ప్రవేశపెట్టినట్లు కేశవపట్నం ఎస్సై కొత్తపెల్లి రవి తెలియజేశారు.

## ప్రభుత్వం దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతా..

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారుముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమం త్రిని నిలుచోపెడతా అని అన్నారు.మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ మాట్లాడారు.కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజ కవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఎ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, న రెడ్డి స్వరాజ్యం,కార్పొరేటర్లు ముస్తఫా కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

## నియామకం

**రామగిరి(జనంసాక్షి):**పెద్దపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా రామగిరి మండలానికి చెందిన ముప్పిడి నాగేష్ ని పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యుడిగా ఎంజల సతీష్ ను ఎన్నుకోవడం జరిగింది. వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





## డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సిలో

# నిక్షయ్ శిబిరం ప్రారంభం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) :
డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిక్షయ్ శిబిరం కార్యక్రమం 100 రోజుల పాటు జరుగుతుందని,టీబి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, హాని కలిగే అవకాశం గల ప్రజలకు పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి కేసులను నిర్ధారిస్తామని, పోషకాహారం సహాయంతో వివిధ రకాల సేవలు అమలు చేస్తూ క్షయ వ్యాధి గ్రస్తుల మరణాలను తగ్గించడం, క్షయ వ్యాధి గ్రస్తుల కుటుంబీకులకు, హెచ్.ఐ.వి కలవారికి, హాని కలిగే సమూహం లోని ప్రజలకు ముందస్తు టి.బి. చికిత్స అందించి క్షయ వ్యాధిని నివారించేందుకు నిక్షయ్ శిబిరం కార్యక్రమం దృష్టి సారిస్తుందని అన్నారు.జిల్లాలో హెచ్.ఐ.వి. అసాంక్రామిక వ్యాధులు, పొగాకు అలవాటు మాను వారు, క్యాన్సర్ మరియు మధు మేహం, లాంటి వారికి పరీక్షించే ప్రత్యేకమైన అవుట్ పేషెంట్ లకు వంద శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తామని, గ్రామాల వారిగా తిరుగుతూ టి.బి. లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఎక్స్-రే ద్వారా టి.బి. వ్యాధిని నిర్ధారించి మందులు పంపిణీ చేస్తామని, ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రాలలో, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిలలో , మెడికల్ కళాశాలలో ఒ.పి.లో 10 శాతం టి.బి. పరీక్షలు నిర్వహించబడును , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒ.పి.డి.లో 5 శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో టి.బి. చాంపియన్స్, స్వచ్ఛంద సంస్థలు మరియు నిక్షయ్ మిత్రులు పాల్గోనడం జరుగుతుందని,ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, ప్రజలు భాగసామ్యులై టి.బి. రహిత జిల్లాను చేయుటకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.



# ఎస్టై వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు..

ముత్తారం డిసెంబర్ 06(జనంసాక్షి)
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ముత్తారం మండలంలో గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన నరసింహారావు వివాహ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగగా ఈ వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచులు, చెల్కల అశోక్, నేతేట్ల మహేందర్ యాదవ్, సంపత్ రావు,డాక్టర్ స్వామి,శంకర్,సుధాకర్ గౌడ్, తోపాటు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగాబొంకూరి అవినాష్

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగాపెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి, పెద్దపల్లి %ఎశ్రీఖ% విజయరామణారావు గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గారికి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ గారికి, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ గారికి , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ గారికి , దుద్దిల్ల శీను బాబు గార్లకుఅవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు స్నాక్స్ వితరణ

ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనంసాక్షి):
ముస్తాబాద్ మండలం పోతుగల్ జిల్లా పరిషత్ లో ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం సాయంత్రం స్టడీ అవర్లో ఆకలితో అలమటించకుండా ఉండడానికి మాజీ ఎంపీపీ గౌరవ జనగామ శరత్ రావు గారి సౌజన్యంతో విద్యార్థులకు పాఠశాల చైర్మన్ ముచ్చర్ల భార్గవి చేతుల మీదుగా స్నాక్స్ వితరణ చేయడం జరిగింది. శరత్ రావు గారు గతంలో కూడా చాలాసార్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం స్నాక్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా తనకు తానుగా విద్యార్థుల ఆకలిని గుర్తించి మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం స్నాక్స్ వితరణ చేయడం జరిగింది, ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు.శరత్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.







## నిరుపేద యువతి వివాహానికి చేయూత

### ధారవేణి నరసింహ యాదవ్

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
జూలపల్లి మండల కేంద్రానికి చెందిన చిగురు లక్ష్మి నర్సయ్య ల కుమార్తె మౌనిక వివాహానికి క్వింటాల్ బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నర్సింహా యాదవ్ .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు,సిరికొండ కొమురయ్య,మెరుగు రమేష్,కుషి రాజయ్య,చొప్పరీ రవి,గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలి

- హిందువులు ప్రపంచ శాంతిని కోరుకుంటారు
- బీజేపీ సీనియర్ నాయకులు, సామాజిక వేత్త కాశెట్టి కుమార్

హుజురాబాద్, డిసెంబర్ 6 (జనంసాక్షి ) :
బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను ఆపి వారిని రక్షించాలని బీజేపీ సీనియర్ నాయకులు, సామాజిక వేత్త, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ప్రపంచ శాంతిని కోరుకుంటారని, అలాంటి వారిపై దాడులు చేయడం బాధా కరమన్నారు. హిందువులు జాగృతం కావలసిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందూ మైనారిటీపై పెరుగుతున్న హింసను చూస్తూ నిశ్శబ్దంగా ఉందని ఆరోపించారు.



బంగ్లాదేశ్ హిందువులు, మహిళలు, ఇతర మైనారిటీలందరిపై ఇస్లామిక్ ఛాందసవాదులు చేస్తున్న దాడులు, హత్యలు, దోపిడీలు, దహనం వంటి అమానవీయ ఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దురాగతాలను వెంటనే ఆపాలని, బంగ్లాదేశ్ లో నెలకొన్న పరిస్థితులను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగించాలని కోరారు. అంతర్జాతీయ మద్దతును కూడగట్టడానికి, మైనారిటీలను రక్షించడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కాశెట్టి కుమార్ కోరారు.

# విజయవంతంగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర

- ప్రతి బృందం రోజుకు 3 గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ




పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర విజయవంతంగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి, జూలపల్లి ,సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి, మంథని ముత్తారం, కమాన్ పూర్, మంథని, పాలకుర్తి, అంతర్గం , ధర్మారం మండలాల్లో, పెద్దపల్లి మున్సిపాలిటీ, మంథని మున్సిపాలిటీ రామగుండం కార్పొరేషన్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుంది.జిల్లాలో ఇప్పటి వరకు ప్రజాపాలన కళా యాత్ర తెలంగాణ సాంస్కృతిక సారధి రెండు బృందాల ద్వారా 108 ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వం లక్ష్యాలు, రైతు బాగు కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళలను కోటీశ్వరుల్ని చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తున్నారు.




## భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం

### కల్లెపల్లి అశోక్. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ రాఘవాపూర్ గ్రామంలో ఏనుగుల మల్లయ్య, అంతగిరి కొమురయ్య కల్లెపల్లి రవి తో కలిసి, డా " బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతు స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ అంబేద్కర్ ని ఒక వర్గపు నాయకుడిగా మాత్రమే చిత్రీకరిస్తున్న నాయకులు అట్లాగే భారత రాజ్యాంగాన్ని కూడా తీసేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది, రాజ్యంగా ఫలాలు దళిత గిరిజిన నిమ్న జాతులకు అందలేదని అన్నారు.ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసిందని రిజర్వేషన్ లేకుండా చేసిందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ మాట్లాడుతూలి దళితులపైన దాడులు అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వ్యక్తం చేశారు.సామజిక ఉద్యమాలలో ప్రజలు ప్రజాతంత్ర వాదులు కలిసి రావాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కుమ్మరి నవీన్, చిలుముల సంజీవ్, మోదుంపల్లి సాగర్, కల్లేపల్లి సతీష్ పుల్లూరి నాగరాజు, కుమ్మరి పవన్ కళ్యాణ్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అండ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన "నల్ల మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
కాల్వశ్రీరాంపూర్ (మం) పందిళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు పెద్దపల్లి (మం) అందుగులపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయ దర్వాజా ప్రతిష్ఠాపన కార్యక్రమ అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాఘవపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి. వారితో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు నల్ల ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు

### ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) :
భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు.శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరిక రాజేశం అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్,ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ నిర్బంధాలతో ఎఫ్ఐఆర్ లతో గురుకుల బాట కార్యక్రమాన్ని ఆపలేరు రాజోజుల

### శివకుమార్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుకుల బడిబాట పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్

సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :
గురుకుల బడిబాట కార్యక్రమం లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలో ఎస్సీబాలుర వసతి గృహానికి చేరుకోగానే స్థానిక ఎస్సై,తన సిబ్బందితో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోలు శివకుమార్,సుల్తానాబాద్ బి ఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు అయిత సాయి, ఎస్సార్ కళాశాల బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు నాయిని అన్వేష్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చుక్కల శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎస్సై మమ్మల్ని అరెస్టు చేసి ఇబ్బందికరమైన పదజాలంతో దూషించాడు ఫోన్ లాక్కొని మా వ్యక్తిగత డా టాను తీసుకున్నాడు మీరు ఏవిధంగా గురుకుల బాట కార్యక్రమాన్ని చేస్తారో మేము చూస్తామని బెదిరించడం జరిగింది మీరు ఎన్నిసార్లు అరెస్టులు చేసిన కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలలోని సమస్యను పరిష్కరించే అంతవరకు కూడా గురుకుల బాట కార్యక్రమం ఆగదని హెచ్చరించారు సుల్తానాబాద్ కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,కోరుకంటి చందర్ బిఆర్ఎస్ విద్యార్థి నాయకులను పరామర్శించి మాట్లాడుతూ,పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్వి కార్యక్రమాల మీద దృష్టి పెట్టడం బంద్ చేసి ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టి పరిష్కరించవలసిందిగా ఓరి కంటి చందర్,డిమాండ్ చేశారు.

## నేడు జరిగే బందుకు ఆటోలు,క్యాబ్‌ల యాజమానులు జయప్రదం చేయండి

### ●ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. అశోక్



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 06 (జనంసాక్షి):
నేడు జరిగే ఆటో అండ్ క్యాబ్ కార్మికుల బంద్ విజయవంతం చేయాలని యాజమానులను ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. అశోక్ కోరారు. శుక్రవారం కాలనీలో ఆటో స్టాండ్ వద్ద జరిగే బందు కరపత్రాల ఆవిష్కరణ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో లక్షల మంది ఆటో, క్యాబ్‌లు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆటో క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందన్నారు. మోటార్ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటోలకు క్యాబ్లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం నేడు జరిగే బందులో ఆటో, క్యాబ్, అండ్ ఇతర వాహనాల డ్రైవర్లు, యాజమానులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రవికుమార్, ఆటో డ్రైవర్స్, టాటా మ్యాజిక్, ట్రాలీ కార్మికులు రవీందర్, డి. లక్ష్మణ్, కే. గోపి, షఫీ, శ్రీనివాస్, నాగేందర్, కనకరాజు, నాగరాజు, శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో పెద్దపల్లికి రూ. వెయ్యి కోట్లు నిధులు

### ◆ పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం ◆ సిఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ◆ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) : రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అలాగే తాను ఎమ్మెల్యే పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏడాదిలో పెద్దపల్లి నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయించానని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు వర ప్రధాయనిగా నిలవబోయే పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ పనుల కోసం రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం లో సుమారు 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అలాగే పెద్దపల్లి వాంఛ రూ. 82 కోట్ల రూపాయలు బైపాస్ రోడ్డు, కోర్టు భవనానికి రూ.81 కోట్లు మరియు ఓదెల మండలం రూపు నారాయణపేట మానేరు హై లెవెల్ వంతెన కోసం 80 కోట్ల రూపాయలు మంజూరు చెపించానని అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు రూ. 51 కోట్ల రూపాయల నిధులతో అప్గ్రేడ్ చెపించడం జరిగిందని రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా స్వశక్తి భవనం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ నూతన భవనానికి రూ. 5 కోట్లతో మంజూరు చేశామని పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 51.14 కోట్లు, రోడ్లు మరియు భవనాల శాఖ నుండి 301.34 కోట్లు, పెద్దపల్లి మున్సిపల్ కు 77.86 కోట్లు, సుల్తానాబాద్ మున్సిపల్ కు 31.53 కోట్లు, విద్యుత్ శాఖ ద్వారా 25.89 కోట్లు, వ్యవసాయ శాఖ ద్వారా 33,706 రైతులకు గాను 243.80 కోట్లు రుణమాఫీ చేశామని, రైతు బీమా తో 209 మరణించిన రైతు కుటుంబాలకు 10.95 కోట్లు, ఈరోజు వరకు సన్న రకాల వడ్ల రైతులు 10,488 రైతులకు 35.33 కోట్ల రూపాయలు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని వ్యవసాయ మార్కెట్ల గిడ్డంగులకు 1.81 కోట్లు, నీటిపారుదల శాఖ ద్వారా మంచి నీటి సరఫరా కు 2.06 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సహకారాలతో అలాగే జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మంజూరు చెపించానని ప్రకటించారు. అలాగే నూతనంగా ఎలిగేడు పోలీసు స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీసు స్టేషన్ తో పాటు మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరు చేపించానని తెలిపారు. రానున్న నాలుగేళ్లలోపు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లాలోని చివరి ఆయకట్టు భూములకు సాగు నీరందిస్తామని హామీ ఇచ్చారు.ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి



పాల్గొన్న యువ వికాసం విజయోత్సవ సభ విజయవంతం పట్ల విజయోత్సవ సభ విజయవంతంలో పాలుపంచుకున్న జిల్లా, నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు, జిల్లాలోని ప్రజలకు ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబుల సహకారంతో గతంలో ఏ ప్రజాప్రతినిధి చేయని విధంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియాకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ నాయకులు బుషనవేని సురేశ్ గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, సందనవేని రాజేందర్ యాదవ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, సింగిల్ విండో చైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు. ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**



సుల్తానాబాద్,డిసెంబర్ 06 (జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నాయి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్న కొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కరం

**మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :

కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కారంగా మున్సిపల్ పనిచేస్తుందని చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యపరీక్షలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వివిధ వ్యర్ధ పదార్థాలను తొలగించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటారని తద్వారా కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగానే మున్సిపల్ కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సింధుజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు శారద, రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ వర్ధంతిని ప్రభుత్వ అధికారికంగా చేయాలి

**- ఓదెల మాజి,జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ డిమాండ్**

**- అంబేద్కర్ కు ఘన నివాళులు**

సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓదెల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి గంట రాములు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ సాధనలో అన్ని వర్గాలు ముందుండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడిగా ఉన్నారని, అలాంటి మహనీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే నేడు ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకొని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని, అంబేద్కర్ అట్టడుగు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ని రంతారం పోరాటం పోరాటం చేసి మన జీవితాన్ని కుటుంబాన్ని ప్రాణ త్యాగం చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అట్టడుగు వర్గాలు కృషి చేయాలని సూచించారు.ఆయన మార్గంలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టడంతో నేడు ఎంతోమంది రాజకీయ నాయకులుగా చలామణి అవుతున్నారని, రానున్న రోజుల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని గంట రాములు యాదవ్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాల మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని, గంట రాములు యాదవ్ పిలుపునిచ్చారు.

## కనీస వసతులు లేని ఇటికబట్టి

సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :

మండలంలోని భూపతిపూర్ రోడ్డు పక్కన గల ఇటుక బట్టీలో, ఒడిస్సా నుండి వచ్చిన వలస కార్మికులకు కనీస సౌకర్యాలు లేక, చిన్నపిల్లలు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని టీబీసీ నూతన ఇటుక బట్టీలలో ఒడిస్సా కార్మికుల పిల్లలకు ఉండడానికి నివాసాలు లేక, చదువుకోవడానికి టీచర్లు కూడా లేకపోవడంతో, చిన్నపిల్లలు సైతం ఇటుక బట్టీలలో పనిచేస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి టిబిసి ఇటికబట్టిలో ఒడిస్సా కార్మికులకు ఉండడానికి నివాసం, పిల్లలు చదువుకోవడానికి టీచర్ను నియమించాలని, రోడ్డు పక్కనే టీబీసీ ఇటుక బట్టి ఉండడంతో, వచ్చిపోయే ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, సంబంధిత ఇటుక బట్టి యజమాని ని,అడిగితే ప్రజలపై తిరగబడుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పలువురు పేర్కొంటు న్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు, లేబర్ అధికారి, సంక్షేమ అధికారులు చొరవ తీసుకొని కనీస సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.





## 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై ఏరియా అధికారులతో జీఎం సమావేశం

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 06 (జనంసాక్షి) : ఈ నెల 09 నుండి 21 వరకు నిర్వహించనున్న 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2023 కి సంబంధించి ఏరియా ముఖ్య అధికారులతో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు తనికి కమిటీ సభ్యులతో సింగరేణి గనులలో ఇతర డిపార్ట్మెంట్లలో భద్రత, ప్రమాదాలు తగ్గించడం, భద్రత ఆరోగ్య భద్రత అలవాట్లు మొదలైన వాటిని తనిఖీ చేయడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏరియాలో రక్షణపరమైన చర్యలు, తనికి కమిటీ సభ్యులు పరిగణలోనికి తీసుకొనే అంశాలను చర్చించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మదుసూధన్, వికేపి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం(పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, అధికారులు మురళీకృష్ణ, ధనుంజయ, ఎర్రన్న, సుజన్ మెహ్రా, వెంకట రామచంద్ర, బి.దేశాయి, చంద్ర శేఖర్, రవి కిరణ్, సదానందం, పండరీనాథ్ భారత్ కుమార్, డాక్టర్ మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో నేటి ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య**



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 06 (జనంసాక్షి): కార్పోరేషన్ పరిధిలోని 18వ డివిజన్ అల్లూరులో నేడు నిర్వహించే ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం డివిజన్ ప్రజలకు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, డివిజన్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్లు కోరారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన అల్లూరు గ్రామములోని ప్రజలకు శనివారం ఉదయం 9 గం.ల నుండి అల్లూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అల్లూరు గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అంగన్వాడీకి న్యాయం చేయాలని ధర్నా..

గోదావరిఖని, జనంసాక్షి:

అల్లూరు సెక్టర్ విఠల్నగర్-4 కోడ్ నెంబర్ 113 అంగన్వాడి ఏం.జగదీశ్వరికి న్యాయం చేయాలని అంగన్వాడి కేంద్రాల పిలుపు మేరకు శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.విట్టల్నగర్ 4 (2) కోడ్ నెంబర్ 113 అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ టీచర్ ఎస్.భాగ్యలక్ష్మి కుటుంబం నిమిత్తం కోసం బదిలీపై వెళ్లారు.ఆమె స్థానంలో కేంద్రంలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆయాకు అన్ని అర్హతలు ఉండి కూడా టీచర్గా ప్రమోషన్ ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న ఆయాకు స్థిరనివాసం కాకపోయినా ఆమెకు పిలిచి టీచర్గా ప్రమోషన్ ఇచ్చారు. ఎం.జగదీశ్వరి 13 సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్న ఆయాకు పోస్ట్ ఇవ్వక అన్యాయం చేశారు. సిడిఈఓ రామగుండం,డిడబ్ల్యుఓ పెద్దపల్లికి గత నెల 18న ప్రజావాణిలో కలెక్టర్ పెద్దపల్లికి ఫిర్యాదు చేశారు. అయినా కూడా నా సమస్యకు పరిష్కారం చెప్పకుండానే పక్క సెంటర్లోని ఆయాకు మరుసటి రోజు గత నెల 19న ఆర్డర్ కాపీ ఇచ్చారు.దీని మీద తగిన సమగ్ర దర్యాప్తు చేసి తగు న్యాయం చేయాలని అంగన్వాడీలు కోరారు.

# పీడీఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్..

## టాటా ఏసీ ఆటో..25 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం..



గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని నుంచి పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్‌ఫోర్సు సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ రాజేష్,టాస్క్‌ఫోర్సు సిబ్బంది గురువారం రాత్రి సమయంలో గంగానగర్ వద్ద గోదావరిఖని నుంచి వస్తున్న టాటా ఏసీ ట్రాలీ నెంబర్ ఏపీ15టీఏ- 8728లో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు.పట్టుకున్న నిందితున్ని పీడీఎస్ బియ్యాన్ని ఎక్కడికి తీసుకెళుతున్నావని విచారించగా మహారాష్ట్రకు తీసుకెళుతున్నానని నిందితుడు తెలిపాడు.మంచిర్యాల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ దర్శన్ పీడీఎస్ బియ్యం 25 క్వింటాళ్లు, టాటా ఏసీ ట్రాలీ నెంబర్ ఏపీ15టీఏ-8728 స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనపరుచుకున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, టాటా ఏసీ ట్రాలీ ఆటో, నిందితుడిని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



# ఎన్టీపీసీ సందర్శించిన డైరెక్టర్ (ఆపరేషన్స్)..

## టీఎస్ కోల్ భవన్ ప్రారంభించిన రవీంద్రకుమార్..

గోదావరిఖని, జనంసాక్షి:
ఎన్టీపీసీ-రామగుండాన్ని డైరెక్టర్ (ఆపరేషన్స్) రవీంద్రకుమార్ శుక్రవారం సందర్శించారు. ఆయన ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణలో ప్రారంభమైంది. తెలంగాణ కోల్ భవన్ ప్రారంభోత్సవంతో పర్యటన ప్రారంభమైంది.40 సంవత్సరాల రామగుండం చరిత్రను వివరించే హెరిటేజ్ సెంటర్ ఆఫ్ రామగుండం అండ్ తెలంగాణా ప్రారంభించారు.అనంతరం డైరెక్టర్ (ఆపరేషన్స్)తో యంగ్ ఎగ్జిక్యూటివ్స్..యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించారు.పరస్పర చర్యల సమయంలో అతను ఎన్టీపీసీ విజయాలను..ఎన్టీపీసీ వినియోగం ప్రాముఖ్యతను హైలైట్ చేశాడు.ఆయన వెంట ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణ ప్రాజెక్టు రీజినల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు(సౌత్), ఈడీ (ఓఎస్) ఏకే మనోహర్, దక్షిణ ప్రాంతానికి చెందిన ఇతర ప్రముఖులు,జీఎంలు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మానవత్వాన్ని చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్స్

## రోడ్డు ప్రమాద బాధితుడికి రూ. 73 వేల ఆర్థిక సహాయం అందజేత

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితుడు గుర్రాల అర్జున్ అనే యువకుడి తల్లిదండ్రులైన గుర్రాల స్వరూప - రవిలకు కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డిల చేతుల మీదుగా రూ. 73 వేల ఆర్థిక సహాయాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అందజేయించారు. గుర్రాల అర్జున్ ఇటీవల ద్విచక్ర వాహనం పై నుండి కిందపడగా తీవ్ర గాయలపాలయ్యాడు. కరీంనగర్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. అర్జున్ కు ఇప్పటికే రెండు చోట్ల శస్త్ర చికిత్సలు జరగ్గా మరోచోట ఆఫరేషన్ చేయాల్సిఉందని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే అప్పులు చేసి రూ, 5 లక్షల వరకు వైద్యానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. మళ్ళీ మరో ఆపరేషన్ కోసం రెండు రోజుల అనంతరం ఆసుపత్రికి వెళ్ళాల్సి ఉందని తెలిపారు. అర్జున్ వైద్యం కోసం కమాన్ పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు తమ వంతుగా ఇప్పటి వరకు జమ చేసిన డబ్బులు అందజేశారు. ఇంకా దాతల నుండి వచ్చే డబ్బులను కూడ సదరు బాధిత కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందజేస్తు అండగా నిలుస్తుండడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనలు తెలియజేశారు. అర్జున్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులందరికి వ్యవస్థపక అధ్యక్షులు నారాగోని సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ముందు సాయం చేసేవారు అర్జున్ తల్లి గుర్రాల స్వరూప సెల్ నంబర్ 96669 05249 కి పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మెడగోని విజయ్ గౌడ్, ఇనగంటి రోహిత్ రావు, సయ్యద్ జాకీర్, గీసగోని శ్రీనివాస్, నడిపెల్లి సూరజ్ రావు, మల్యాల రమేష్, దయ్యాల రాజు, కల్వల వరప్రసాద్, దొనికెన విజయ్, బుర్ర రాజు, ఇనగంటి నరేందర్, ఎలబోయిన మల్లిఖార్జున్, అనవేన దేవేందర్, చొప్పరి తిరుపతి, రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన శివ చరణ్ రెడ్డి

మంథని, (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక 3,68,581 ఓట్లు నమోదు చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ముత్తారం డిసెంబర్ 06(జనంసాక్షి)
ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఓదెలు మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం 20 వ. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులతోపాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఎంఈఓ ఓదెలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.




# ఆరుగ్యారంటీలపై సాంస్కృతిక సారధుల ప్రజాపాలన కళా యాత్ర

ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది నామాపూర్ సేవాలాల్ తండా గ్రామాల్లో కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్షరాములు, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు మహిళా సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి నాయకుల సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (జనం సాక్షి): రాష్ట్రంలో పెండింగ్ ఫీజు బకాయిల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి రవీందర్, డాక్టర్ బాలు అన్నారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలకు సంబంధించిన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాలు హైదరాబాద్ నుంచి తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ ఫీజు బకాయిల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 8500 కోట్ల రూపాయలను సకాలంలో చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని, పెండింగ్ ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు.విద్యార్థులు వారి ఉన్నత విద్యా చదువుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లను పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, మరొకవైపు కళాశాలలోని అధ్యాపకులకు జీతాలను చెల్లించలేక కళాశాలలు ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివ,చందావత్ రమేష్, ఉప్పేరు సుభాన్,శివానంద, గణేష్, జయచంద్ర,,చీమ మహేష్,,సురేష్ గుప్తా,లతో పాటు అన్ని జిల్లాల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు.



## హెూంగార్డు మాదారి స్వామికి ప్రశంస పత్రం..

ఆర్మూర్,డిసెంబర్ 6 ( జనం సాక్షి):
ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మాధురి స్వామి (హెచ్ జి 633) ఉత్తమ హెూంగార్డుగా అదనపు సిపి కోటేశ్వరరావు చేతుల మీదుగా నిజామాబాద్ సిపి కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. హెూంగార్డు వ్యవస్థ 75 వ రేజింగ్ డే సందర్భంగా విధులలో ఉత్తమ సేవలను గాను ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ మేరకు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వామిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (ఏఆర్) శంకర్ నాయక్,సతీష్,తిరుపతి,సీఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

తాడ్వాయి డిసెంబర్ 6 (జనం సాక్షి)
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కృష్ణాజివాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదోన్నతి పై వెళ్లిన శ్రీనివాస్ కి, అలాగే బదిలీపై వెళ్లిన సంధ్య కి, పాఠశాల లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, సంధ్య మాట్లాడుతూ మేము ఇక్కడ విధులు నిర్వహించినప్పుడు సహకరించిన గ్రామ పెద్దలకు విద్యా కమిటీకి, విద్యార్థుల తల్లిదండ్రులకు, ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మేము ఇక్కడ నిర్వహించిన విధులు మాకు ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వీరిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసము, పాటలు, నృత్యాలు, కార్యక్రమాలతో బదిలీపై వెళ్లిన వారికి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగుబాయి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన సదస్సు



గాంధారి డిసెంబర్ 06 (జనం సాక్షి ) కే. టీ .యస్. స్కూల్ లో కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించు కోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్ 100,108,1930,181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు అని తెలుపడం జరిగింది. మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి షి టీం సభ్యులు, పి.ఎస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్టులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ప్రిన్సిపాల్:- పరశురాం మేనేజ్మెంట్ హరి , విజయ్, సూరత్ రామ్ మరియు స్కూల్ టీచర్ కే. టీ. ఎస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బాల రక్షా బంధన్ కార్యాలయంలో జువెనైల్ బోర్డు ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి బాల రక్షా బంధన్ కార్యాలయం లో జిల్లా జువెనైల్ జస్టిస్ బోర్డును జిల్లా జడ్జి వర ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా ప్రారంభమైన తర్వాత మొట్ట మొదటిసారిగా జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించుకోవడం సంతోషకర మైన విషయం అని, చట్టంతో విభేదించబడిన పిల్లలకు ఈ కోర్టు ద్వారా న్యాయం చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జి లాల్ సింగ్, శ్రీనివాస్ నాయక్, డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ నాగరాణి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, పబ్లిక్ ప్రాసక్యూటర్ అశోక్ శివరామ్,డి సి పి ఓ,డాక్టర్ స్రవంతి, స్వర్ణలత, సి డబ్ల్యూ సి మెంబర్, రమణ జేజేబి సోషల్ వర్కర్, కోర్టు సిబ్బంది,బాలరక్ష భవన్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కిరాణా వర్తక సంఘం నూతన భవనం ప్రారంభం

గాంధారి డిసెంబర్ 06 (జనం సాక్షి)
గాంధారి మండల కేంద్రంలోని కిరాణా వర్తక సంఘ భవనాన్ని శుక్రవారం రోజున వార్తక సంఘ సభ్యులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భవనంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరాణా వద్దక సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## నేడు అయ్యప్ప ఆలయంలో సుబ్రమణ్య స్వామి జన్మదినం



పిట్లం,డిసెంబర్06,(జనం సాక్షి)
మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం సుబ్రమణ్య స్వామి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటి శాశ్వత అధ్యక్షుడు ఈశ్వర్ దయాళ్ రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం ఆలయంలో సుబ్రమణ్య స్వామి జన్మదినం సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు విశేష ఫలితాలు వస్తాయని, వివాహం,సంతానం,ఆర్థిక సమస్యలు తొలగిపోతాయి అని అన్నారు. పూజా కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం కలదు ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్,సభ్యులు పుట్నాల భగవాన్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్..

ఆర్మూర్,డిసెంబర్ 6(జనం సాక్షి):
అక్రమ అరెస్టులకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నిరసనకు వెళ్తున్న ఆర్మూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ముందస్తు అరెస్ట్ అయిన వారిలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్,మాజీ సర్వ సమాజ్ అధ్యక్షుడు రవి,మండల యువజన అధ్యక్షుడు అగ్గు క్రాంతి, జిల్లా యువజన నాయకులు మీరా శ్రవణ్, టిఆర్ఎస్వి నాయకులు మహమ్మద్ సైఫ్,రాజు చింటూ హరీష్ లు ఉన్నారు.



# అంబేద్కర్ ఊరూరా ఘన నివాళులు

శనివారం అన్ని జిల్లాల వ్యాప్తంగా ఊరూరా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు నాగిరెడ్డిపేటలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తెలుగు మాదిగ మహా సంఘం ముంబయి బహుజన సాహిత్య అకాడమిమహారాష్ట్ర చైర్మన్ నాగెల్లి దేవయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు అంబేద్కర్ అందరివాడు, ఆదర్శప్రాయుడు, సమ సమాజ నిర్మాణానికి అహర్నిశలు శ్రమించిన మహానీయుడని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలిపారు.వర్ధంతి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తొల్ల గంగారాం ఆధ్వర్యంలో జిల్లా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పిట్లంమండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీర్నపల్లిలోని బంజేరు గ్రామంలో అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా మిత్ర యూత్ అధ్యక్షుడు ఆత్మకూరి దినేష్ ఆధ్వర్యంలో పూల మాలలతో నివాళులు అర్పించారు. అంబేద్కర్ వర్ధంతి భూంపల్లి లో ఘనంగా నిర్వహించారు. యైటింక్లయిన్ కాలనీ సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో అంబేద్కర్ వర్దంతి నిర్వహించారు. ఈవీఎస్ ఎన్‌జీఓ ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ వర్దంతి సందర్భంగా నివాళులు అర్పించి మాట్లాడారు. బోధన్, సాలూర, ఎడపల్లి మండలాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని మోత్కుల గూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి నిర్వహించారు. ముస్తాబాద్ మండలం తుర్కపల్లి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.రామగుండం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మసీదు కార్నర్‌లో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కుక్క గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చగా కార్పొరేటర్ కౌశిక లత నివాళులు అర్పించారు. చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు అంబేద్కర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళులు, జోహార్లర్పిం చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్‌జీ-త్రీ ఏరియాలోని సెంటినరీకాలనీలో ఏఐటియుసి కేంద్ర కమిటీ సమావేశం ఆర్జీ-త్రీ బ్రాంచి ఆఫీస్ ఏర్పాటు చేసిన సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారా మయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజు కుమార్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాల మహానాడు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని బార్ అసోసియేషన్ ఇంచార్జ్ అధ్యక్షులు రామటెంకి శ్రీనివాస్ అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.






















## ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి

**తంగళ్ళపల్లి (జనంసాక్షి):**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేయకపోగా అక్రమ అరెస్టు లంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు.ప్రజా సమస్యల పై పోరాటం చేస్తే బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు బనాయించింది మర్చిపోయారా అని ఫైర్ అయ్యారు.గతంలో చేసినా తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్టులు అనడం విడ్డూర అన్నారు.జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన



మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేదలకు వందల కొద్దీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని తోట అగయ్య అనడం ఆశ్చర్యకరమన్నారు.నిరుపేదలకు ఉండడానికి గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అనే మాట మరవద్దు అని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని మీ నాయకులు లక్షల్లో డబ్బులు తీసుకుంది వాస్తవం కాదా అని ఆరోపించారు.కేసీఆర్ నగర్ కు రండి,ప్రజా క్షేత్రంలో నిరూపిస్తం అని సవాల్ విసిరారు.వృద్ధాప్య పింఛన్లలలో సైతం దొంగ పాసు బుక్కులు సృషించి పేదల సొమ్మును దోచుకుంది మీరు,కౌన్సిలర్లు కాదా అని ఘాటు వాక్యాలు చేశారు.మరోసారి కాంగ్రెస్ నాయకుల పై అవాకులు,చవాకులు పేలితే సహించేది లేదు అని బిఆర్‌ఎస్ నేతలను హెచ్చరించారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ ఆరెపల్లి బాలు, మండల నాయకులు లింగాల భూపతి బైరినేని రాము,మునిగల రాజు,చుక్క శేఖర్,కటకం రాజశేఖర్,భరత్,ఎగుర్ల ప్రశాంత్,చెన్నమనేని ప్రశాంత్,గుగ్గిల శ్రీకాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్,బాలసాని శ్రీనివాస్,పరశు రాములు,కిషన్,హమీద్ తదితరులు పాల్గొన్నారు..

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

**చొప్పదండ(జనంసాక్షి):** చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు పట్టణానికి చెందిన ఓరుగంటి వెంకట రమణాచారి కుటుంబ సభ్యు లు రూ.18,118/- లను అందజేశారు. ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ చొప్పదండి శ్రీ వెం కటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు గతంలో రాసిన దాతలు విరాళాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, పోరండ్ల భాస్కర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

## నేటి నుండి దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శనివారం నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పట్టణం లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

## ఘనంగా సుద్దాలకు ఘన నివాళులు



**మంథని, (జనంసాక్షి) :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సుద్దాల శంకర్ ఐదవ వర్ధంతి వేడుకలను ఆయన కూతురు, న్యాయవాది సుద్దాల హైమావతి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులు, పలు పార్టీల, సంఘాల నాయకులు సుద్దాల శంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మల్యాల తిరుపతి, గడప కృష్ణమూర్తి, రంగు సత్యనారాయణ, పిల్లి శేఖర్, కుక్క చంద్రమౌళి, బోనాల వెంకటస్వామి, నల్లవెల్లి శంకర్, మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, నీలం శ్రీనివాస్, మట్ట శంకర్, బోనాల సత్యం, నవునూరి నరసయ్య, ఇక్బాల్ తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ దళిత నాయకులను వ్యక్తిగతంగా దూషిస్తే ఊరుకునేది లేదు.



తంగళ్ళపల్లి డిసెంబర్ 06(జనం సాక్షి). బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకులను సోషల్ మీడియాలో కావాలనే అసభ్య పదజాలంతో దూషించడాని జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలనే కక్షపూరితంగా ప్రశ్నించే గొంతుకలను నొక్కే విధంగా దళిత నాయకులని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో సోషల్ మీడియా ద్వారా దూషించడం సరికాదన్నారు. సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్ కుమార్, అఫ్రోజ్, నవీన్ రెడ్డి, అమర్ రావు, ఆంజనేయులు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను అభివృద్ధి చేయడమే మంత్రి శ్రీధర్ బాబు లక్ష్యం



**ముత్తారం డిసెంబర్ 06(జనంసాక్షి)**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నూతనంగా సబ్ స్టేషన్ మంజూరు కావటం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామ రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కలసి హాజరయ్యారు .గ్రామశాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దేల రాజయ్య, చెల్కల జితేందర్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నెత్తెట్ల కిరణ్,మాజీ ఎంపీటీసీలు నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య,బండ సమ్మయ్య,చెల్కల కాంతయ్య, ఓదెలు,బత్తుల రాజయ్య,మల్లయ్య,మల్లేష్,కోటగిరి శ్రీశైలం,చింతల అనిల్,ఒడ్నాల సమ్మయ్య,ఇట్టం గట్టయ్య,వెంకటేష్, నెత్తెట్ల రమేష్,శ్రావణ్,ఒల్లెపు మొగిలి,కుమార్,నర్ర రాజేష్,జంగిటి తిరుపతి,మల్యాల వెంకటరాజం,బండ ఓదెలు,పులిగంటి రాజేశం,కట్ల కుమార్,రాఘవులు ,తూడూరి చంద్రమౌళి,సాదుల రాజయ్య,నాంసాని రాజయ్య,ఓదెలు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# మంచు మాటున మహా కాలుష్యం

**జనంసాక్షి:**ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం. మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం.

జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారుఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.




## విద్యా సమస్యలపై కలెక్టరేట్ ముట్టడిస్తాం

**చొప్పదండి (జనంసాక్షి):**

గురుకుల పాఠశాలలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయాలని భావిస్తున్న రేవంత్ రెడ్డి వైఖరి నిరసిస్తూ త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తామని బి ఆర్ ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ బండారపు అజయ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాల, రుక్మాపూర్ మాడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్ లలో భోజన వసతులు, విద్యా విధానం అడిగి తెలుసుకోవడం కోసం పాఠశాలను సందర్శించారు. వారం రోజుల్లో జిల్లా కమిటీతో మాట్లాడి కలెక్టరేట్ ముట్టడికి పిలిపిస్తామని డిఈఓ కి ఈ సమస్యలన్నీ విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు మారం యువరాజ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోరండ్ల నితీష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ సెంటిమెంట్ రాజకీయం


**జనంసాక్షి:**అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది.

## ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

**జనంసాక్షి:**ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు. అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక

# బిచ్కుందలో ఆర్టీసీ డీపో ఏర్పాటు చేయాలి

## మూడు రాష్ట్రాలకు సెంటర్ పాయింట్.. జనాభిప్రాయం



బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుచున్నారు. తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక మూడు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతం ఉండడం వలన నిత్యం వందల సంఖ్యల వాహనాల్లో వేలకొద్ది ప్రయాణికులు అనునిత్యం ఇరురాష్ట్రాలకు రాకపోకలను కొనసాగిస్తూ ఉంటారు. అంతేకాకుండా జుక్కల్ నియోజకవర్గంలో బస్సు డిపో ఏర్పాటు చేయడం వలన ఇతర రాష్ట్రాలకు ప్రయాణాలు కొనసాగడం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు మండలాలకు బస్సు వసతిని బాన్సువాడ నియోజకవర్గంలో డిపో ఉన్నా కానీ సరిపడా బస్సులు లేకపోవడం వలన జుక్కల్ నియోజకవర్గంలోని ప్రజలకు ప్రయాణం చేయడానికి ఇబ్బందులు గురవుతున్నాయి. ఆటోలలో ప్రమాదకరంగా ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. సమయానికి విద్యార్థులు కూడా పాఠశాలలకు కళాశాలకు బస్సులు సరిగ్గా రాకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే బిచ్కుంద మండలంలో బస్సు డిపో ఏర్పాటు చేయడం వలన ఆర్టీసీకి కూడా మంచి లాభాలు వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.కావున జుక్కల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ఇప్పటివరకు గత ఏ ఎమ్మెల్యే కూడా చేయనటువంటి చారిత్రాత్మక పనులు చేసుకుంటూ ప్రజల అభిమానాన్ని జూరకొంటున్నారు. ఇందులో భాగంగానే జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటుకై కృషిచేసి చరిత్రలో తన పేరును నిలబెట్టుకోవాలని జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరూ కోరుకుంటున్నారు.






# ఘనంగా హోమ్ గార్డ్ రైసింగ్ డే

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం హోంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు  ఎఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి పాల్గొని హోంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా హోమ్ గార్డు సంస్థ యందు జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ సేవలు చేసినందులకు గాను ప్రశంసా పత్రములు ఇచ్చి ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా ఎఆర్ డిఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ, హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , చత్తీస్గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి జిల్లా యస్ పి సూచనలు, సలహాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలపారు.ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు మహేష్ , చంద్రశేకర్, జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిసున్న హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరుబాట

**హామీలిచ్చి నెరవేర్చకుండా కాంగ్రెస్ 420 పార్టీగా మారింది**

**వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ విజయోత్సవాల పేరిట డ్రామాలు**

**చొప్పదండి పోరుబాట సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.**



కరీంనగర్ బ్యూరో / చొప్పదండి, డిసెంబర్ 06 (జనంసాక్షి) : రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చిందని, ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో  కాంగ్రెస్ విఫలమై కాంగ్రెస్ " 420 " పార్టీగా నిలిచిందని  బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున చొప్పదండి పట్టణంలో భారీ వాహన ర్యాలీ, సభ జరిగింది. ఈ కార్యక్రమాలకు  ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజా పాలన ఫెయిలయిందన్నారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు, హామీలు , 6 గ్యారంటీలు అమలు చేయకపోవడమేనా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని  అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని  సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ  తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని  వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో  ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు,  యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పేర్కొ శ్రావణ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు చేపూరి సత్యం, కోశాధికారి వైద్య రామానుజన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్, చొప్పదండి కౌన్సిలర్లు శ్రావణ్, మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్కూల్ అశోక్ , వివిధ మోర్చాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



**ఎడపల్లి(జనంసాక్షి) :** బ్రాహ్మణపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం ద్వారా కల్వర్టు నిర్మాణం చేయడంతో రహదారికి పూర్తిగా అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఈ విషయంలో జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రస్తుత నిబంధన ప్రకారం కల్వర్టు నిర్మాణం చేపడితే ఎలాంటి ఉపయోగం లేదని మాజీ సర్పంచులు నాగేశ్వరరావు, సాయరెడ్డి గ్రామస్తులు అశోక్ స్పష్టం చేశారు.

